నాడు ఉద్యమకారులు..
నేడు ఉద్యోగులు, నాయకులుగా..

- నేడు దశాబ్ది ఉత్సవాలు
- తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిన ఓయూ విద్యార్థుల పాత్ర



నాటి ఉద్యమంలో ఓయూ విద్యార్థి నేతలు(ఫైల్)



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు (2న) దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది. విద్యార్థులుగా ఉద్యమంలో నాడు చురుకైన పాత్ర పోషించిన ఓయూ విద్యార్థులు నేడు వివిధ రంగాలలో స్థిరపడ్డారు. నాడు ఉద్యమకారులుగా అనేక ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తిని, టీయర్‌గ్యాస్ తూటలకు గాయపడి, రకరకాల కేసులలో జైలుకు వెళ్లిన విద్యార్థులు తెలంగాణ ఉద్యమ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు. కొందరు ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగులు, వివిధ పార్టీలలో రాజకీయ నాయకులు, వ్యాపారులుగా స్థిరపడగా ఇంకొందరు అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో అధిక సంఖ్యలో ఓయూ విద్యార్థి నేతలకు రాజకీయ, పాలన పదవుల్లో అవకాశాలు కల్పించారు.

–ఉస్మానియా యూనివర్సిటీ

ఉద్యోగాలలో స్థిరపడిన విద్యార్థి నేతలు..

ఓయూలో ప్రొఫెసర్లుగా కాశీం, టి.రామకృష్ణ, కొండ నాగేశ్వర్‌రావు, కొర్రెముల శ్రీనివాస్ రావు, మేడి శ్రీనివాస్, గుమ్మడి అనురాధ పర్మనెంట్ అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. డా.వేల్పుల కుమార్, డా. సీహెచ్ వెంకటేశ్వర్లు, డా.ఇ.ఉపేందర్, డా.కోట రాజేష్ కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్నారు. డీ.వీరబాబు–హెచ్‌సీయూ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్, వీరమల్ల శ్రీశైలంగౌడ్– ఇగ్నో తత్వశాస్త్రం ప్రొఫెసర్ ఢిల్లీ, రాజేంద్రప్రసాద్– ఇగ్నో ఎంబీఏ ప్రొఫెసర్ ఢిల్లీ, ప్రవీన్‌రెడ్డి– జేఎన్‌యూ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఢిల్లీ, నాగం కుమార స్వామి– పాలమూరు వర్సిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్, టి. శ్రీకాంత్‌రావు–గ్రూప్–1 ఆఫీసర్, ప్రేమ్‌కుమార్–టీఎస్ సచివాలయం ఉద్యోగి, మేడి రమేష్–విద్యుత్‌శాఖలో ఇంజినీరు, విక్రమ్– జీహెచ్ఎంసీలో ఇంజినీరు, గోవిందు–అగ్నిమాపకశాఖ, అనిత–గురుకుల టీచర్, తల్లమల్ల శ్వేతహసేన్–గురుకుల టీచర్, రేష్మ–గురుకుల లెక్చరర్, జాహెదబేగం– ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్‌తో పాటు వందలాది మంది కానిస్టేబుల్స్, ఎస్ఐ ఉద్యోగాలు, ఇతర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు చేస్తున్నారు.

రాజకీయాలలో స్థిరపడిన వారు..

బొంతు రామ్మోహన్– జీహెచ్ఎంసీ మాజీ మేయర్, బాల్క సుమన్–మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, గాదరి కిశోర్‌కుమార్–మాజీ ఎమ్మెల్యే పిడమర్తి రవి– రెండు పర్యాయాలు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మేడిపల్లి సత్యం– ప్రస్తుత ఎమ్మెల్యే, ఎర్రోళ్ల శ్రీనివాస్– ఎస్సీ కమిషన్ చైర్మన్, విద్యాసాగర్–ఎస్సీ కమిషన్ మెంబర్, రాకేష్–టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ దేదిమెట్ల బాలరాజుయాదవ్– డైరెక్టర్, శంకర్‌నాయక్–సమాచార హక్కు కమిషనర్, రాంనర్సయ్యగౌడ్– మార్కెట్ కమిటీ చైర్మన్, మన్నే క్రిశాంక్– డైరెక్టర్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్– టూరిజం డైరెక్టర్, అంజనేయులు గౌడ్–టీఎస్ షార్ట్స్ డైరెక్టర్.

ఆశావహులు..

లోకేష్‌యాదవ్, వరంగల్ రవి, కోట శ్రీనివాస్‌గౌడ్, పల్ల ప్రవీణ్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, రమణరావు, దరువు ఎల్లన్న, ద్యాత్రిక స్వప్న, కోటూరి మానవతరాయ్, రాజారాంయాదవ్, కొనగాల మహేష్, పున్నకైలాష్‌నేత, చరణ్‌కౌశిక్‌యాదవ్, భట్టు శ్రీహరినాయక్, వట్టికూటి రామారావుగౌడ్, బాలలక్ష్మీ, చనగాని దయాకర్‌గౌడ్, రమేష్ ముదిరాజ్, దేవేందర్ (నల్గొండ), రాసవెంకట ముదిరాజ్, చెన్నయ్య ముదిరాజ్, ఆశప్ప, సర్దార్ వినోద్‌కుమార్, బండారు వీరబాబు, కె.వెంకట్, మన అశోక్‌యాదవ్, రవినాయక్, మందాల భాస్కర్, దుర్గం భాస్కర్, పుల్లారావ్‌యాదవ్, సుభాష్‌చంద్రబోస్, రుద్రవరం.లింగస్వామి, గద్దెల అంజిబాబు, సుభాష్ రెడ్డి, కరాటే రాజు, చారకొండ వెంకటేష్, కేతూరి వెంకటేష్, బుల్లెట్ కృష్ణ, బొమ్మ హనుమంతరావు, తుంగబాలు, హరిబాబు, ఏగూరి ఉదయ్‌కుమార్, సలీం, అల్లుడు జగన్, సుభాష్‌చంద్రబోస్, బద్రీ, రవింద్ర నాయక్, మంద సురేష్, వల్లమల్ల కృష్ణ, సత్యవతి(సత్యక్క), చామకూరి శ్రీధర్‌గౌడ్, ఆజాద్, గౌతంప్రసాద్, మర్రిఅనిల్, స్టాలిన్, కళ్యాణ్, దేవిరెడ్డి.విజయ్‌కుమార్, పాలడుగు శ్రీనివాస్, జంపాల రాజేష్, పడాల సతీష్, గదరాజు చందు. భీమ్‌రావు నాయక్, నేహ్రా నాయక్. వట్టికూటిరామరావు గౌడ్, దేశగాని సాంబశివ గౌడ్.

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

సనత్‌నగర్: గుర్తుతెలియని ఓ మృతదేహాన్ని బేగంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బేగంపేట వరుణ్ మోటార్స్ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్దనున్న ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో ఓ వ్యక్తి పడిఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందిననట్లు నిర్ధారించారు.

అమరుల కుటుంబాలకు అవకాశాలు కల్పించండి

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయ పాలన పదవుల్లో అవకాశాలు కల్పించాలని రీసెర్చ్ స్కాలర్స్ ప్రసిడెంట్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ కోరారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో అమరుల కుటుంబాలను సన్మానించి, వారి సంక్షేమానికి నిధిని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

నేడు పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలు

సనత్‌నగర్: ప్రముఖ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ ఓం ప్రకాష్ బిద్లాన్ జీ స్మారక ఓపెన్ అండ్ మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ అండ్ బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కోశాధికారి రవిసింగ్ బిద్లాన్ తెలిపారు. సనత్‌నగర్ వాల్మీకి జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో జరిగే ఈ పోటీల్లో భాగంగా తొలిసారిగా 'ఫస్ట్ ఓపెన్ స్టేట్ హ్యాండీకాప్స్' బెంచ్ ప్రెస్ చాంపియన్‌షిప్‌ను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొంటారన్నారు.

పుట్టిన రోజు వేడుకలు



ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఓయూ రీసెర్చ్ స్కాలర్ రహీం కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నేతలు జంపాల రాజేష్, కంపాటి వెంకట్‌గౌడ్ పల్స, ఆంజనేయులుగౌడ్, రఘు, శ్రవణ్ పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా తరలిస్తున్న వెండి స్వాధీనం

అడ్డగుట్ట: సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న వెండి సామగ్రిని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే డీఎస్పీ జావీద్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేటకు చెందిన నవీన్‌కుమార్(32)సిల్వర్ వ్యాపారి. సికింద్రాబాద్ నుంచి చిలకలూరిపేటకు వెండి సామగ్రిని తరలించేందుకు ఈ నెల 1న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. తనిఖీల్లో భాగంగా ప్లాట్ ఫామ్ నెం. 08లో రైలు కోసం ఎదురుచూస్తున్న నవీన్ కుమార్ బ్యాగును సోదా చేయగా సుమారు రూ.9 లక్షల విలువగల 9.02 కిలోల వెండి సామగ్రి కనిపించింది. వాటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వెండి సామగ్రిని స్వాధీనం చేసుకుని స్టేట్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పారు



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావీద్

నకిలీ వైద్యులపై చర్యలు తప్పవు

మెడికల్ కౌన్సిల్ అధికారులు



నకిలీ వైద్యుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు

అడ్డగుట్ట: నకిలీ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్ ప్రతిభాలక్ష్మి తెలిపారు. మారేడుపల్లి మండల పరిధిలో వైద్య అర్హతలు లేకుండా క్లినిక్‌లు నడుపుతున్న పలువురు నకిలీ వైద్యుల క్లినిక్‌లపై మెడికల్ కౌన్సిల్ అధికారులు శుక్రవారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. అడ్డగుట్టలో కొన్ని సంవత్సరాలుగా శ్రీనివాస్ అనే నకిలీ వైద్యుడు నడుపుతున్న క్లినిక్‌పై దాడి చేసి అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రతిభాలక్ష్మి మాట్లాడుతూ.. నగరంలో నకిలీ డాక్టర్ల సంఖ్య పెరిగి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో అన్ని క్లినిక్‌లపై దాడులు చేపట్టినట్లు తెలిపారు. ఒక్కొక్కరు సుమారు 20 ఏళ్లుగా క్లినిక్‌లు నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. అడ్డగుట్టలో శ్రీనివాస్ అనే నకిలీ వైద్యుడిని గుర్తించి అతనిపై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఆనంద్, డా. సన్నీ డేవిస్, డా. మదన్మోహన్, శ్రవణ్, అక్షయ్, అశ్విని పాల్గొన్నారు.

డయాలసిస్‌పై నోడల్ అధికారులకు అవగాహన

గాంధీ ఆస్పత్రి: కిడ్నీ సంబంధిత వ్యాధులు, డయాలసిస్‌పై నోడల్ అధికారులతో గాంధీ ఆస్పత్రిలో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద గాంధీ హబ్‌కి సంబంధించి 22 స్పోక్ సెంటర్ల నోడల్ ఆఫీసర్లతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన సదస్సులతో నోడల్ ఆఫీసర్ల నైపుణ్యం పెరిగి మారుమూల ప్రాంతాల్లో ఉండే డయాలసిస్ రోగులకు మంచి వైద్యం అందుతుందన్నారు. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కిడ్నీ వ్యాధి తీవ్రత, దాని ప్రభావం కుటుంబంపై పడుతుందన్నారు. డాక్టర్ రాజారావు నెఫ్రాలజీ విభాగం వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ఆరోగ్య కరీంనగర్, సిరిసిల్ల, ఖమ్మం, నర్సంపేట తదితర జిల్లాల 22 స్పోక్ సెంటర్ల నుంచి నోడల్ అధికారులతో పాటు సూపరింటెండెంట్‌లు, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ మంజుషా, డాక్టర్ విక్రమ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వల చేస్తున్న వైద్యాధికారులు

అనారోగ్యంతో ప్రయాణికుడి మృతి

అడ్డగుట్ట: అనారోగ్యంతో ఓ ప్రయాణికుడు మృతి చెందిన ఘటన జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కర్ణాటక బీదర్ జిల్లా తేగంపూర్ గ్రామానికి చెందిన అశోక్(57) తన భార్య రేఖాబాయితో కలిసి గత నెల 23న వారణాసికి వెళ్లి దైవదర్శనం చేసుకొని 30న అక్కడి నుంచి బయలుదేరారు. దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో సికింద్రాబాద్‌కు వస్తుండగా మే 31న కాజీపేట వద్దకు వచ్చేసరికి అశోక్‌కు జ్వరం వచ్చి అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. రైల్వే అధికారులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చేసరికి అంబులెన్స్, వైద్యులను సిద్ధంగా ఉంచారు.రైలు సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆగిన వెంటనే అశోక్‌ను పరీక్షించగా అప్పటికే మృతి చెందాడు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

అడ్డగుట్ట: రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం. వినాయక్‌నగర్‌కు చెందిన కడమంచి దయానంద్(48) సెంట్రింగ్ కార్మికుడు. మే 31న సెంట్రింగ్ పనికి వెళ్లిన దయానంద్ తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన దయానంద్‌ను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

రైల్వే అథ్లెటిక్ కోచ్ రామిరెడ్డికి సత్కారం



పద్మారావునగర్: రైల్వే అథ్లెటిక్ కోచ్ రాంరెడ్డిని శనివారం బోయిగూడ రైల్ కళారంగ్ ఆడిటోరియంలో ఘనంగా సత్కరించారు. 25 సంవత్సరాల పాటు కోచ్‌గా డాక్టర్ నీలపు రామిరెడ్డి ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దారు. లాలాగూడ వర్క్‌షాప్‌లో చీఫ్ ఆఫీసు సూపరింటెండెంట్‌గా పనిచేస్తూనే అథ్లెటిక్ కోచ్‌గా ఎంతో మంది యువ క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. క్రీడారంగంలో చేసిన సేవలకు రామిరెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యదర్శి మర్రి రాఘవయ్య, ధరణి, రాజశేఖర్ పాల్గొని పదవీ విరమణ చేసిన రామిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి కుమారులు పునీత్‌రెడ్డి, డాక్టర్ లలిత్ కమల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

రసూల్‌పురా: కంటోన్మెంట్ బోర్డు బాలంరాయి ఎంఈఎస్ క్వార్టర్స్‌లోని కాళి దుర్గాదేవి ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గణపతిపూజ, అభిషేకం, కుంకుమార్చన, దుర్గా హోమం, హారతి తీర్థప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, పీసీసీ సెక్రటరీ అయూబ్‌ఖాన్, సంజీవరెడ్డి, రాజేష్ యాదవ్, వివేకానంద, సెక్రటరి ఉమా మహేశ్వర్, కృపాల్, రతన్ యాదవ్, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.



ఈసీఐఎల్- సికింద్రాబాద్‌కు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

సాక్షి, సిటీబ్యూరో: ఈసీఐఎల్ నుంచి సికింద్రాబాద్ వరకు (24–ఈ) రూట్‌లో ఈ నెల 3వ తేదీ నుంచి మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను నడుపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఏఎస్‌రావునగర్, సైనిక్‌పురి, షాపింగ్ కాంప్లెక్స్, అమ్ముగూడ, నాగదేవత టెంపుల్, లాల్‌బజార్, కార్ఖానా, జేబీఎస్ మార్గాల్లో ప్రతి రోజు 8 బస్సులు ఉదయం 5.33 నుంచి రాత్రి 9.07 గంటల వరకు రాకపోకలు సాగిస్తాయి.

భక్తిశ్రద్ధలతో ఉర్సు

రసూల్‌పురా: ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత పేర్కొన్నారు. రసూల్‌పురా గన్‌బజార్‌లోని హజ్రత్ గరీబ్ షా దాత, హజ్రత్ కాళిషా దాత ఉర్సు ఏ–షరీఫ్ ఉత్సవంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదా కేశవరెడ్డి, టీఎన్. శ్రీనివాస్‌తో కలిసి ఆమె దర్గాలో చాదర్ సమర్పించారు. నివేదిత మాట్లాడుతూ.. హిందూ ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉర్సు ఉత్సవాల్లో భాగస్వామ్యం అవుతారని ఇది మతసామరస్యానికి ప్రతీక అన్నారు. అశోక్, జబ్బార్, ఫస్సీ, 313 గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.